పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

● మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి

నల్లగొండలో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి,ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించి పార్టీ సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండలో శనివారం కంచర్ల నివాసంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో రాష్ట్రం అభోగతి పాలైందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీమాంధ్రుల కబంద హస్తాల నుంచి తెలంగాణను విడిపించి బంగారు తెలంగాణగా మారిస్తే నేడు వంద రోజుల్లోనే కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను అతలాకుతలం చేసింది విమర్శించారు. రాష్ట్రంలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేపట్టిన విధానాలను ప్రజలకు వివరించి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కటికం సత్తయ్యగౌడ్, మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం నాయకులు దేవ వెంకట్‌రెడ్డి, నాయకులు పుట్ట కోటయ్య, సింగం రామ్మోహన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

● చందంపేట మండల సమావేశంలో ఎంపీపీ పార్వతి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

చందంపేట, ఏప్రిల్ 20 : మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి బోర్లను లీజుకు తీసుకొని గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. చిత్రీయాల గ్రామంలో వీధుల వెంట చెత్తా చెదారం తొలగింప జేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. డిండి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో మిషన్ కాకతీయ చెరువులను నింపి భూగర్భ జలాలు పెంచేందుకు తగిన చర్యలు చేపట్టాలని, నీటి వృథాను అరికట్టే పొదుపుగా నీటి వాడుకునేలా చూడాలన్నారు. పల్లెప్రకృతి వనంలో పెంచిన మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించి మొక్కల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సర్వ సభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరుకాక పోవడం పట్ల ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమావేశంలో జడ్పీటీసీ బుచ్చి లచ్చిరాం నాయక్, ఎంపీడీఓ లక్ష్మి, డిప్యూటి తాసీల్దార్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్, మల్లయ్య, సునీత రాజు, స్పెషల్ అధికారులు రాజు, రాధ, శేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

అగ్నిమాపక నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 20 : గ్యాస్ సిలిండర్ లీకైనప్పుడు ఎలా ఆర్పాలి అంశంపై అగ్నిమాపక శాఖ అధికారులు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం అవగాహన కల్పించారు. అగ్నినివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ అధికారులు మహిళలకు అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటి మాట్లాడుతూ మహిళలు గ్యాస్ సిలిండర్లను అప్రమత్తతో వాడాలని, గ్యాస్ లీకైనప్పుడు ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణకిశోర్, నిరంజన్, తాళ్ల సురేశ్, శ్రీను, జగన్, ఆకాశ్, రాజ్‌కుమార్, రాజునాయక్, సునీల్‌వర్మ, ముత్యాలు, జయలక్ష్మి, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

'కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు'

మునుగోడు: సింగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ హుస్సేన్‌బాబు

మునుగోడు, ఏప్రిల్ 20 : ధాన్యం కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఏడీఏ హుస్సేన్ బాబు హెచ్చరించారు. మండలంలోని సింగారం, కొంపల్లి, జమస్తాన్‌పల్లి గ్రామాల్లో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను, వెయింగ్ బస్తాలను, ట్యాబ్ ఎంట్రీలను పరిశీలించారు. మండల కేంద్రంలోని మురళీమనోహర్ రైస్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే లారీలను వెంటనే అన్‌లోడ్ చేయాలన్నారు.ఆయన వెంట ఏఈఓ మాదగోని నర్సింహగౌడ్, ఎఫ్‌పీఓ సీఈఓ కర్నాటి రాంబాబు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★Narketpally 'Y'Junction 4Hi-way Homes Housing Venture, Launching offer@7900/- Suprise Gifts & koyyalgudem 5 lac 1 Gunta 8522014420
NT-340428

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | భోంగిర : 9182777106 | కోదాడ : 9182777638

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

● జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 20 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని జడ్పీ సీఈఓ, స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని సీతారాపురం 75వ పోలింగ్ స్టేషన్ పరిధిలో స్వీప్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మెప్మా పీడీ కరుణాకర్‌రావుతో కలిసి మాట్లాడుతూ జిల్లాలోని అతి తక్కువ ఓటింగ్ నమోదైన 7 ప్రాంతాల్లో మిర్యాలగూడ పట్టణంలోని 75వ పోలింగ్ స్టేషన్ ఉందని, అక్కడ ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు కారణంగా చాలా మంది ఓడిపోయిన సంఘటనలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, స్వీప్ అధికారి దివ్యాఅరుణ్‌కుమార్, డీఎల్‌పీఓ రాఘవరావు, డీఆర్‌డీఏ డీపీఎం అరుణ్‌కుమార్, మెప్మా సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి కొరత రాకుండా చూడాలి

మిర్యాలగూడ రూరల్, : గ్రామాల్లో తాగు నీటి కొరత తలెత్తకుండా సంబంధిత అధికారులు సమర్థవంతంగా పని చేయాలని జడ్పీ సీఈఓ నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ ప్రాంగణంలోని రైతు వేదికలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఎన్ఆర్‌ఈజీఎస్, అమ్మ ఆదర్శ పాఠశాలల శాఖల సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ అందించే తాగు నీరు ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. ఇందుకు ఆయా శాఖల ఇంజినీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనిఫామ్ కొలతలు తీసుకొని పాఠశాలల పునఃప్రారంభమయ్యే నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం అదనపు డీఆర్‌డీఓ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్‌ఈజీఎస్ పనులు వేసవిలో ఎక్కువగా జరిగేలా చూడాలని కోరారు. ముఖ్యంగా జూన్ నాటికి జాబ్ కార్డు ఉన్న కుటుంబాలకు వంద రోజుల పనుల్లో 60 రోజుల పనులు పూర్తి అయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సెల్ఫ్ అదనపు డీఆర్‌డీఓ శారద, డీఎల్‌పీఓ రాఘవన్, ఎంపీఓ పద్మ, ఎంఈఓ బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

పెద్దపూర : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దపూర, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని సోమవారం మండలకేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సమావేశం విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, కార్యదర్శి మునిరెడ్డి , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గుర్రంపోడ్‌లో రోడ్ షో

గుర్రంపోడ్ : బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీగా కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా అందించాలని అన్నారు.

ఈ రోడ్ షోలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ కుమార్ పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కునూరు సైదిరెడ్డి, పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు మల్లోజు నాగార్జునచారి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి

సైదులు (ఫైల్)

దామరచర్ల, ఏప్రిల్ 20:మండలంలోని బొత్తలపాలెం వద్ద నార్కట్‌పల్లి–అద్దంకి ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు నకిరేకంటి సైదులు(55)మృతి చెందారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన సైదులు బొత్తలపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. విధుల్లో భాగంగా మిర్యాలగూడ నుంచి బైక్‌పై పాఠశాలకు వస్తున్న క్రమంలో బొత్తలపాలెం వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా మిర్యాలగూడ నుంచి వాడపల్లికి వెళ్తున్న టెంట్‌హౌజ్ ఆటో వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో సైదులు కింద పడిపోగా ఆటోలో ఉన్న టెంట్ సామగ్రి అతడిపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేస్తున్న క్రమంలోనే సైదులు మృతి చెందాడు. వాడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతు డు భార్య సంతోష్‌కు మారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

జడ్పీ సీఈఓ పరామర్శ

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మరణించిన విషయం తెలుసుకున్న జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానలో సైదులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ఉపాధ్యాయులు సైదానాయక్, గుడిపాటి కోటయ్య, ఆశోక్, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్, కుర్రభిక్షం, హరి తదితరులున్నారు.

ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్సపై అవగాహన

బ్లీడింగ్ కంట్రోల్ కిట్లు అందిస్తున్న జీఎంఆర్ ప్రతినిధులు

చిట్యాల, ఏప్రిల్ 20: జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రతినిధులు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో, లారీ డ్రైవర్లు, జాతీయ రహదారి వెంట ఉండే టీ స్టాళ్లు, ఇతర హోటళ్లు, చిన్ని చిన్న దుకాణాల యజమానులకు డాక్టర్ శ్రీనివాస్ ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స ఎలా అందించాలి, రక్త కారకుండా ఎలా ఆపాలి అనే అనే విధానంపై వీడియో , డెమోల ద్వారా అవగాహన కల్పించారు.

అనంతరం పాల్గొన్న వారికి యాక్టివ్ బ్లీడింగ్ కంట్రోల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, సాంబశివ, ఎన్‌హెచ్ఏఐ ప్రతినిధి భాను ప్రసాద్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ నరేశ్ పాల్గొన్నారు.

జంటనగరాలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు

● మెట్రో వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 20 : ప్రస్తుతం సాగర్‌లో నీటి మట్టం గణనీయంగా తగ్గుతున్న నేపథ్యంలో జంటనగరాలకు తాగునీటి కొరత లేకుండా అత్యవసర మోటర్ల ద్వారా నిరంతరం నీటిని సరఫరా చేస్తామని మెట్రో వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పుట్టంగండి జీరో పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన అత్యవసర మోటర్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తొమ్మిది మోటర్ల ద్వారా 780 క్యూసెక్కులు సాగర్ వెనుక జలాల నుంచి అప్రోచ్ కెనాల్ ఎత్తిపోస్తున్నామని మరో రెండు రోజులలో మిగిలిన మోటరును కూడా ప్రారంభిస్తామని తెలిపారు. జంటనగరాలకు నిత్యం 525 క్యూసెక్కులతో పాటు జిల్లా మిషన్ భగీరథకు కుడా నీటి సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందుకు ఈ ప్రాంత రైతులు కూడా సహకరిస్తే ఏఎమ్మార్పీ ద్వారా కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగిస్తామని అన్నారు. ఆయన వెంట ఈడీ సత్యనారాయణ, డైరెక్టర్ రవికుమార్, జీఎం దశరథ రెడ్డి, జీఎం శ్రీధర్, డీజీఎం బాబు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 20 : మండల కేంద్రానికి చెందిన పులుకూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలోగల లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, కొండలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చందంపేట, ఏప్రిల్ 20 : మండలంలోని ముదుదండ్ల గ్రామానికి చెందిన నకిరేకంటి బక్కయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి శనివారం రూ.10 వేలు అందజేశారు. ఆయన వెంట నరందాసు మురళి, గోపాల్‌రెడ్డి, అన్నెపాక నిరంజన్, దామెర శ్రీను, ధర్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, యాదయ్య, అనిల్, కృష్ణమాచారి, రామస్వామి పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని ఫిర్యాదు

చిట్యాల, ఏప్రిల్ 20 : తనిఖీల పేరుతో గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని సీపీఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసీల్దార్ రాగ్యా నాయక్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. చిట్యాలలోని బాలాజీ గ్యాస్ ఏజెన్సీ గుండ్రాంపల్లిలో గ్యాస్ కనెక్షన్ తనిఖీ కోసమని ఒక్కొక్కరి నుంచి రూ. 230 వసూలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జిట్ట నగేశ్, కత్తుల లింగస్వామి, కత్తుల యాదయ్య పాల్గొన్నారు.

నిబంధనల మేరకే తనిఖీ..

ఈ విషయంపై బాలాజీ గ్యాస్ ఏజెన్సీ యజమాని గోవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా గ్యాస్ కంపెనీల నిబంధనల మేరకు ఐదేండ్ల ఒకసారి వినియోగదారుడి వద్ద నుంచి చెకింగ్ చార్జీలు తీసుకొని గ్యాస్ కనెక్షన్ తనిఖీ చేస్తున్నామన్నారు. కనెక్షన్లలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సవరించి, వినియోగదారుడికి వివరిస్తున్నటు తెలిపారు. అందులో భాగంగానే గుండ్రాంపల్లిలో శనివారం తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 20 : ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాఠశాలల మానిటరింగ్ విధులకు గైర్హాజరైన బంగారుకుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.జానారెడ్డి, ఉపాధ్యాయుడు టి.చంద్రశేఖర్‌ను డీఈఓ విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ శనివారం తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వహణ రిజిస్టర్లు, పాఠశాల రిజిస్టర్ల నిర్వహణలో నిబంధనలను పాటించని చిట్యాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సతీశ్‌కు మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. లేనట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

హాలియాలో గంగమ్మ విగ్రహానికి జలాభిషేకం

గంగమ్మకు జలాభిషేకం

హాలియా, ఏప్రిల్ 20 : హాలియాలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం విగ్రహావిష్కరణ సందర్భంగా గంగమ్మకు 108 బిందెల నీళ్లతో జలాభిషేకం నిర్వహించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

● బీఆర్ఎస్ మర్రిగూడ మండలాధ్యక్షుడు శంకర్ యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్

మర్రిగూడ, ఏప్రిల్ 20 : వ్యక్తిగత స్వలాభం కోసమే జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి సహా పలువురు నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ విమర్శించారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేండ్ల పాటు బీఆర్ఎస్‌లో పదవులను అనుభవించి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారెంటీల్లో ఏదీ అమలు కాలేదన్నారు. 5 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్ గెలుపు ఖాయమన్నారు. కార్యకర్తలు ఎవరి ఒత్తిళ్లకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీపీలు మెండు మోహన్ రెడ్డి, అనంత రాజు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, సహకార సంఘం చైర్మన్లు పందుల యాదయ్య గౌడ్, బాలం నర్సింహ, మాజీ సర్పంచ్‌లు నల్ల యాదయ్య, కుంభం మాధవరెడ్డి, అయిలీ లక్ష్మీనర్సింహ, మునగాల అంతిరెడ్డి,ఎడ్ల శ్రీరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, నాయకులు మారగోని వెంకటయ్య యాదవ్, చెర్కు శ్రీరామ్ గౌడ్, కొల్కులపల్లి యాదయ్య, వనమాల మహేష్, రావుల గిరి గౌడ్, పగడాల రఘు,మహిపాల్ రెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

మహనీయుల జీవిత చరిత్రలను చదువాలి

● ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి, ప్రముఖ రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య

నివాళులర్పిస్తున్న వీసీ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్, అధ్యాపకులు

రామగిరి, ఏప్రిల్ 20: మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను నేటి యువత చదువాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకుడు డాక్టర్ బెల్లి యాదయ్య సూచించారు. నల్లగొండలోని ఎంజీయూలో వర్సిటీ ఎస్సీ, ఎస్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో శనివారం వర్సిటీ సెమినార్ హాల్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ జయంత్యుత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటాలకు పూలమా వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ ముగ్గురు మహనీయుల అత్యంత ధైర్య సాహసాలతో అక్షరాలను ఆయుధంగా మలిచిన దార్శనీకులని కీర్తించారు. కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ అంజిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ మద్దిలేటి, హాస్టళ్ల డైరెక్టర్ దోమల రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

మాజీ ఎమ్మెల